క్లుప్తంగా

బీజేపీతోనే బీసీలకు సముచిత స్థానం



ఆర్మూర్: దేశ వ్యాప్తంగా ఉన్న జనాభాలో మెజార్టీ స్థానంలో నిలిచే బీసీలకు బీజేపీతోనే సముచిత స్థానం లభిస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని సప్తగిరి ఫంక్షన్ హాల్‌లో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి ఓబీసీ సామాజిక సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో బీసీలకు ఆదరణ కరువైందన్నారు. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్, బోగ శ్రావణి, యామాద్రి భాస్కర్ పటేల్, వెంకట రమణి, డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న తదితులు పాల్గొన్నారు.

మేడే పోస్టర్ల ఆవిష్కరణ

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ నాయకులు మేడే పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ.. కోటగిరి బస్టాండ్ ఆవరణలో మే 1న మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్ల గంగాధర్, సున్నం భరత్, జి. రాజు, మాస్కుల గంగారాం, గొడుగు హన్మాండ్లు, కప్ప సాయిలు, వసీం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ వంద మీటర్ల పరుగు పందెం పోటీల్లో విజయం సాధించారని హెచ్‌ఎం వనజ తెలిపారు. ఇటీవల నిజామాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో శ్రావణి రిషిక విజయం సాధించారన్నారు. శ్రావణి ఈనెల 28 నుంచి సూర్యాపేటలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైందన్నారు. అనంతరం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు.

వాలీబాల్‌లు అందజేత

ఆర్మూర్‌టౌన్: మగ్గిడిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా జ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ సిద్దిపేట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్‌లను బహూకరించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు మధు బుధవారం తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులను వీడీసీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

బాల్కొండ: తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మెండోరా ఎంపీవో సాయిలు అన్నారు. మండలంలోని సోన్‌పేట్‌లో వాటర్ ట్యాంకులను బుధవారం పరిశీలించారు. వేసవిలో నీటి సరఫరా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ క్షేత్రం పరిశీలన

ఆర్మూర్‌టౌన్: సూర్బిర్యాల్‌లో పంట కోత ప్రయోగాలను జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్ బుధవారం పరిశీలించారు. ఆయన వెంట సహాయ వ్యవసాయ సంచాలకులు విజయలక్ష్మి, ఏఈవో నరేశ్, రైతులు ఉన్నారు.

శివాలయంలో పూజలు

నవీపేట: మండల శివారులోని లింగమయ్యగుట్టపై ఉన్న స్వయంభూ శివాలయంలో జరుగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి బుధవారం హాజరై పూజలు చేశారు. ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వర మహరాజ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కోటిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా జశ్వంత్

వేల్పూర్: పడగల్ గ్రామానికి చెందిన బి.జశ్వంత్ తెలంగాణ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బుధవారం నియమితులయ్యారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ జశ్వంత్‌కు నియామకపత్రం అందజేశారు. ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ పరుస్తానని అన్నారు.

పంట డబ్బులు చెల్లించాలని వినతి

డొంకేశ్వర్: విక్రయించిన పంట డబ్బులు త్వరగా చెల్లించాలని కోరుతూ శనగ రైతులు టీఎస్ సీడ్స్ కార్పొరేషన్ మేనేజర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. పంటను అమ్మి నెల రోజులు అవుతున్నా ఇంత వరకు డబ్బులు ఇవ్వలేదని రైతులు తెలిపారు. అధికారులు ఆలస్యం చేయకుండా పంట డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డీఎంను కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

భీమ్‌గల్: బడా భీమ్‌గల్‌కు చెందిన లొక్కిడి రాఘవేంద్ర ఇటీవల గల్ఫ్ దేశంలో గుండె పోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్ బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఇంటర్‌లో విద్యార్థుల ప్రతిభ


అంకిత 993/1000


పూజిత 467/470


వైష్ణవి 989/1000


భవాని 467/470


అభినయ 983/1000


మహేందర్ 457/470


అరుణ్‌కుమార్ 986/1000


హర్షిత 464/470

బోధన్‌టౌన్: ఇంటర్ పరీక్షల ఫలితాల్లో ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. బోధన్‌లోని ఉషోదయ, విజేత, విజయ సాయి మంచి ఉత్తీర్ణత శాతం సాధించి బోధన్ సత్తా చాటాయి.

ఉదయించిన ఉషోదయ..

పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో అత్యధిత మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో కదం అంకిత 993, ఐ. శ్వేత 987, బైపీసీలో జె పూజ 990, కుర్రతులైన్ 989, సీఈసీలో ఫేహరుమేసీయా 969, ఫస్టియర్ ఎంపీసీలో సీహెచ్ పూజిత 467, ఎండీ. నుమానుద్దీన్ 466, కె. అన్ను 465, గులాం ముజమ్మిల్ 465, ఎం. సాయిచరణ్ 465, ఎస్. పండు 465, ఫస్టియర్ బైపీసీలో సల్మాతబస్సుమ్ 436, సీఈసీలో అమీనా బేగం 491 మార్కులు సాధించి సత్తా చాటారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ వి సూర్య ప్రకాశ్, డైరక్టర్ వి దుష్యంత్ అభినందించారు.

వికసించిన విజేత..

పట్టణంలోని విజేత జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అత్యధిత మార్కులు సాధించి వికసించారు. సెకండియర్ ఎంపీసీలో బి వైష్ణవి 989, కె మనస్వి 986, ఎ సాయికుమార్ 983, బి అజయ్ 982, బైపీసీలో కె పవన్ 966, ఎం హంసవాణి 963, జి హారిక 962, ఫస్టియర్ ఎంపీసీలో కె భవాని 467, ఎ లింగురామ్ 466, మిత్రశ్రీ 466, సీహెచ్ హర్షిత్ 465, డి మహేశ్ 463, బైపీసీలో బి. పవిత్ర 437, కె. వినోద 436, అక్షయ 433, సీహెచ్ స్ఫూర్తి 431, పి సతీశ్ 430 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ యేరువ రమణారెడ్డి, డైరెక్టర్ అంజనా దేవి అభినందించారు.

విజయసాయిలో..

పట్టణంలోని విజయసాయి జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అత్యధిత మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. సెకండియర్ ఎంపీసీలో అభినయ 983, భాగ్యశ్రీ 979, బైపీసీలో సిద్ర సోఫియా 978, అతీఫా సదాఫ్ 956, సీఈసీలో అయేషా సిద్దిఖ 904, ఎంఈసీలో శ్రద్ధ 935, ఫస్టియర్ ఎంపీసీలో మహేందర్ 457, ఎమ్ హోమ 452 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ సుబ్బారావు అభినందించారు.

విద్యావికాస్‌లో..

పట్టణంలోని విద్యావికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యధిత మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. సెకండియర్ ఎంపీసీలో వై అరుణ్‌కుమార్ 986, పి ఓంకర్ 982, టి అరుణ్ 975, బైపీసీలో ఎస్ గణేశ్ 977, టి. శ్రీని 973, సీఈసీలో బి అనిల్ నాయక్ 868, ఎంఈసీలో సాయిశ్రీ 918, ఫస్టియర్ ఎంపీసీలో కె హర్షిత 464, జి భూమిజా 463, ఎం జైపాల్ 462, కె రుతికేశ్వర్ 462, డి శతి 461, బైపీసీలో షబాత్ సమీన్ 437, శృతి 436, శ్రావణి 431, సీఈసీలో యాస్మిన్ 436, ఎండీ మునీఫొద్దీన్ 451 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ అనంత లక్ష్మి అభినందించారు.

ఒకేషనల్‌లో సత్తా చాటిన 'చైతన్య'

పట్టణంలోని చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎస్ రూప 883, ఏసీపీలో లహరిక 879, ఎంఎల్‌టీలో శ్రావణి 930, కావ్య 905, ఫస్టియర్ ఎంపీహెచ్‌డబ్ల్యూలో స్వరూప 474, శ్రీవిద్య 470, ఎంఎల్‌టీలో సాహితిప్రియ 446, ఏసీపీలో అరవింద్ 449 మార్కులు సాధించారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఎంపీసీలో మేఘన 913, బైపీసీలో మైమూనా తసీమ్ 943, పి వైశాలి 904, ఒకేషనల్‌లో ఎంఎల్‌టీ ఎం శ్రీలేఖ 940 మార్కులు సాధించి సత్తా చాటారు. సెకండియర్‌లో 57శాతం, ఫస్టియర్‌లో 31 శాతం ఉత్తీర్ణత సాధించారు. అనంతరం విద్యార్థులను ప్రిన్సిపాల్ నిఖత్ కౌసర్ అభినందించారు.

మెరిసిన డొంకేశ్వర్ విద్యార్థులు


సౌమిత్రి 463


కార్తిక్‌రెడ్డి 440

డొంకేశ్వర్: ఇంటర్ ఫలితాల్లో డొంకేశ్వర్ మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. హైదరాబాద్ నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న నికాల్‌పూర్‌కు చెందిన పడకంటి సౌమిత్రికి463 మార్కులు వచ్చాయి. అలాగే గడ్డం కార్తిక్‌రెడ్డికి 440 మార్కులు వచ్చాయి.

శ్రీభాషిత కాలేజ్‌లో..

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీభాషిత జూనియర్ కళాశాల విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. సెకండియర్‌లో శ్రీనిజ(879), ఫస్టియర్‌లో లాస్య(406) మార్కులు సాధించారు.

భీమ్‌గల్ ప్రభుత్వ కళాశాలలో..


సుప్రిక 955


వైష్ణవి 935

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో సెకండియర్‌కు చెందిన తుమ్మ సుప్రిక(955), బైపీసీలో శ్రీపాద వైష్ణవి(935) మార్కులు సాధించారు.

మాక్లూర్‌లో..


స్పందన 423


హర్షిత్‌రెడ్డి 956


గంగోత్రి 837

మాక్లూర్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్ బైపీసీలో గంగామోహన్ 350, ఎంపీసీలో యసశ్రీ 320, సెకండియర్ ఎంపీసీలో హర్షిత్‌రెడ్డి 956, కె గంగోత్రి 837 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. కంప్యూటర్ సైన్స్‌లో సద్దాంఖాన్ 918 మార్కులు పొందారు. కేజీబీవీలో ఫస్టియర్ బైపీసీలో ఆర్ స్పందన 423, ఎంపీసీలో బి వైష్ణవి 426 మండల టాపర్లుగా నిలిచారు. సెకండియర్ బైపీసీలో బి శ్రీనిత్య 917, ఎంపీసీలో బి నిహారిక 922) మార్కులు సాధించారు.

క్షత్రియ విద్యార్థుల విజయకేతనం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని క్షత్రీయ జూనియర్ కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విజయకేతం ఎగురవేశారు. ఫస్టియర్ ఎంపీసీలో మధురిమ 467, కె రుచిత 466, షేక్ మౌలాలి 465, కె వివేక్ రెడ్డి, అశ్లేష, లేఖ్య 464 మార్కులు సాధించారు. బైపీసీలో కె శ్రీకృతి 436, బి కీర్తన 435, ఎంఈసీలో లీషా 487, సీఈసీలో బి. అక్షయ 448, సెకండియర్‌లో ఎంపీసీలో జె అర్చన, రోషిణికి 981, ఆర్. నేహ 979, బైపీసీలో అమీనా ఆనం 973, హరిణి శర్మ 972, ఎంఈసీలో ఎ. రాఖీ 964, సీఈసీలో బి స్వామి 964 మార్కులు పొందారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ అభినందించారు.

లక్ష్మీప్రీతికి రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకు


లక్ష్మీప్రీతి 468

బాల్కొండ: ముప్కాల్‌కు చెందిన లక్ష్మీప్రీతి ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులో నిలిచారు. లక్ష్మీప్రీతి హైదరాబాద్‌లోని ఆవిష్కర్ కళాశాలలో చదువుతోంది. తల్లితండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సత్తాచాటిన ఆదర్శ కళాశాల విద్యార్థి


నరేందర్ 953

రెంజల్: మండలంలెపి ఆదర్శ కళాశాలకు దగ్గుల నరేందర్ ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో సత్తా చాటాడు. ఎంపీసీలో 953 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. బైపీసీలో చిరడి అంజలి 917 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు.

కోటగిరిలో..


సుభాన్ 956


కీర్తి 927

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ కళాశాల ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించింది. షేక్ సుభాన్ 956 మార్కులు సాధించి కళాశాల టాఫర్‌గా నిలిచారు. నల్లాల హరిన్ కుమార్ 949 మార్కులు సాధించారు. అనంతరం విద్యార్థులను ప్రిన్సిపాల్ మహ్మద్ ముబీన్, అధ్యాపకులు అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో 71శాతం ఉత్తీర్ణత సాధించింది. సెకండియర్‌కు చెందిన ఎస్ కీర్తి 927 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. హుస్సేన్ 914, టి.వినోద 884, ఒకేషనల్ సెకండియర్‌లో కె రాకేశ్ 847, ఫస్టియర్‌లో పి. సావిత్రి 420 మార్కులు పొందారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్: మండలంలోని మోడల్ కళాశాలలో 41 శాతం ఇంటర్ ఫలితాలు సాధించింది. బి.జ్యోత్స్న 921 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారు. డి కీర్తన 898, జె. గాయత్రి 852, కె వర్ష 844 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నరేందర్ పేర్కొన్నారు. ఫస్టియర్‌లో అక్షయ్ కుమార్ 445, ఎ స్వాతి 418, జి శిరీష 401 మార్కులు సాధించారు.

నవీపేటలో..


భూసారిక


సానియా మీర్జా

నవీపేట: మండలంలోని ఆదర్శ పాఠశాల ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో 44 శాతం, ఫస్టియర్‌లో 33శాతం ఉత్తీర్ణతను సాధించింది. ఫస్టియర్ ఎంపీసీలో భూసారిక 460, సెకండియర్ బైపీసీలో సానియా మీర్జా 901 మార్కులు సాధించారు. మండలంలోని నాళేశ్వర్‌కు ఇంటర్ విద్యార్థులు ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో గ్రామస్తులు అభినందించారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో ఫస్టియర్ చదువుతున్న ఎంకమోల్ల రచన 466, తోట అశ్విత్ 981 మార్కులు సాధించారు.

సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు

బాల్కొండ: మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ బాలికల కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఫస్టియర్ ఎంపీసీలో స్నేహజ 431, హరిని 430, సెకండియర్‌లో సంజన957, నవనీత954, బైపీసీలో నీతు966, మైథిలి926 కళాశాల టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ వాణి తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఫస్టియర్‌లో శ్రీవర్ష451,సెకండియర్‌లో అభిజ్ఞ952 కళాశాల టాపర్లుగా నిలిచారు. మెండోరా మండలం పోచంపాడ్‌లో ఉన్న తెలంగాణ బాలుర గురుకుల కళాశాలలో ఫస్టియర్‌లో సాయికుమార్465, సెకండియర్‌లో వర్షిత్ 978 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు. బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 18శాతం, ఫస్టియర్‌లో 27 శాతం ఉతీర్ణత సాధించారు.

వర్నిలో తగ్గిన ఉత్తీర్ణత శాతం

వర్ని: ఇంటర్ ఫలితాల్లో వర్ని జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం భారీగా పడిపోయింది. 11 శాతం మాత్రమే విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత తగ్గడంపై విద్యావంతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పొలిటికల్ కార్నర్..

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మాక్లూర్: మండలంలోని పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో బుధవారం చేరారు. వీరికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో అమ్రాద్ విండో చైర్మన్ ఎనుగంటి శ్రీనివాస్‌గౌడ్, రెండో డివిజన్ కార్పొరేటర్ మాలోత్ రాయ్‌సింగ్, ముల్లంగి(బి) మాజీ ఎంపీటీసీ షేక్ మైభూబ్, 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు దాదన్నగారి అమర్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వన్నెల్(బి) మాజీ ఉప సర్పంచ్..



బాల్కొండ/మోర్తాడ్ : బాల్కొండ మండలంలోని వన్నెల్(బి)కి చెందిన మాజీ ఉప సర్పంచ్‌నాగులపల్లి కిషన్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ లచ్చల గంగారెడ్డిలు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రె స్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపు తథ్యం



నందిపేట్: నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు తథ్యమని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో బుధవారం మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తోందన్నారు. పసుపు బోర్డు చెప్పి ఎంపీ అర్వింద్ రైతులను మోసం చేశారని ఆరోపించారు. అనంతరం స్థానిక నాయకులు ఈరవత్రి అనిల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, డీసీసీ ఉపాధ్యక్షులు పెంట ఇంద్రుడు, జనరల్ సెక్రటరీ వైఎస్ గంగాధర్, యువజన కాంగ్రెస్ నాయకులు బైండ్ల ప్రశాంత్, ఎడ్డిగారి నిఖిల్, దమ్మాయి శ్రీనివాస్, యూసుఫ్, మన్నె సాగర్, శివ, అక్బర్, అమీర్, సమీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి అబద్ధపు ప్రచారాలు



మోర్తాడ్: కాంగ్రెస్‌వి అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తోందని, అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచినా ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా మండలంలోని సుంకెట్, దోన్‌పాల్‌లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ప్రచారంలో జడ్పీటీసీ సభ్యుడు బద్దం రవి, మాజీ సర్పంచ్ కడారి శ్రీనివాస్, పర్స దేవన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి



ఆర్మూర్‌టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండలం కేంద్రంలో బుధవారం పాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు అమలు

వేల్పూర్: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మోతెలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో బుధవారం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన మోతెలో కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తోందన్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు భగవాన్‌దాస్, దామోదర్‌గౌడ్, సురేశ్, రమణ, రవికాంత్, గంగారెడ్డి, శోభన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌తోనే ఒరిజినల్ కాంగ్రెస్ ఖతమైంది

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్


సాటాపూర్‌లో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

రెంజల్: దివంగత వైఎస్ఆర్‌తోనే ఒరిజినల్ కాంగ్రెస్ ఖతమైందని, ప్రస్తుతం ఉన్నది డూప్లికేట్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. వైఎస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని పని చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పేరిట ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్, బీజేపీలు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. తనను ఎంపీగా గెలిపిస్తే కందకుర్తిని పర్యాటక కేంద్రంగా, నియోజకవర్గంలో ఇండస్ట్రీని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ విఠల్ రావు, నాయకులు భూంరెడ్డి, ఎఖార్‌పాష, శంకర్, రఫీక్, మోహన్, రాఘవేందర్ పాల్గొన్నారు.

రైతులను కాంగ్రెస్ మోసం చేస్తోంది

ఎడపల్లి: రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలపించాలని కోరారు.

అభివృద్ధిని విస్మరించిన ఎంపీ అర్వింద్

నవీపేట: జిల్లాలో ఎంపీ అర్వింద్ అభివృద్ధిని విస్మరించారని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నవీపేటలో ఆర్‌వోబీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమ, నాయకులు గిర్దావర్ గంగారెడ్డి, నర్సింగ్‌రావు, తెడ్డు పోశెట్టి, ప్రవీణ్ కుమార్, అబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	హ్యాపీడేస్ - 01.30, పారిజాతపర్వం - 4.50, లవ్ యూ శంకర్ - 7.45, మార్కెట్ మహాలక్ష్మి - 10.25
స్క్రీన్-2 -	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 12.00, 3.00, 06.00, 9.00
స్క్రీన్-3 -	ది ఫ్యామిలీ స్టార్ -12.10, 6.40, గీతాంజలి మళ్లీ వచ్చింది - 3.25, టినెంట్ (తెలుగు)- 10.05
స్క్రీన్-4 -	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 12.45, 3.45, 6.45, 9.54

ఆధ్యాత్మికం..

నూతన రామాలయం ప్రారంభం

వర్ని: మండలంలోని జలాల్పూర్‌లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సీతారామ ఆలయం బుధవారం ప్రారంభమైంది. ఆలయంలో వేద పండితులు యజ్ఞం, హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. నూతన విగ్రహాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో పిట్లకృష్ణ మహరాజ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ అనిత వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన

బాల్కొండ: ముప్కాల్ మండలంలోని వేంపల్లిలో స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మల్లన్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగాణలో హోమం చేపట్టారు. ఉత్సవాల్లో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్నిలో వీరభద్ర స్వామి కల్యాణం



వర్ని: మండలంలోని పాత వర్నిలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం గ్రామంలో రథోత్సవం నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ కమిటీ, ఆలయ పూజారి రాచప్ప ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందజేశారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి

ఆర్మూర్‌టౌన్: ప్రతిఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని సీఆర్‌సీ భవనంలో పార్లమెంట్ ఎలక్షన్-2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే తీమ్‌తో టీఎల్‌ఎఫ్ సభ్యులకు ఓటు హక్కుపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం టీఎల్ఎఫ్ సభ్యులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఈఈ భూమేశ్వర్, సానిటరీ ఎస్సై మహేశ్, టీఎంసీ ఉదయ్‌శ్రీ, సీసీలు రాజలింగం, మహిళలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కమ్మర్‌పల్లి: ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ, ఎంపీడీవో కార్యాలయాల్లో బుధవారం నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడారు. మండలంలోని మహిళా సంఘాల సభ్యులు, ఐకేపీ సిబ్బంది ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్, ఎంపీవో సదాశివ్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్ తదితరులు పాల్గొన్నారు.